కథ

# అశ్రుతర్పణం

అందుకున్న ఉత్తం న్ని అటూ ఇటూ ఒకసారి చూసేసరికి ఠక్కున అర్థమై పోయింది శ్రీమతికి- దెక్కడి నుంచి వచ్చిందో. అక్కడే దాన్ని తెరిచి గేటుకి ఆనుకుని రెండు మూ షు సార్లు త్రిప్పి త్రిపి చదివి ఉత్తరం మడత పెడుతూ వుండగా అడిగాను.

"ఏంటోయ్! అక్కడే చ వేశావు. మీ పుట్టింటి నుండా?"

"కాదండీ. మీ నాన్నగారి ండి."

ఆ మాట వినగానే నా ండెల్లో రాయి పడ్డట్ట యింది.

"విషయం ఏమిటి?" ఆ ర్దాగా అడిగాను.

"ఏముందీ? మీరున్నది ట్నంగదా. మందుకీ మాకుకి కొదవుండదు. రమ్మంటే వచ్చి తను కాలం చేసే వరకు ఇక్కడే గడిపేస్తారట" ఈ స్తూ చెప్పింది.

"హమ్మయ్య" గట్టిగా పిరి పీల్చుకున్నాను. "అంతేనా?"

"అంతేనా అంటారేంటి? ౖ ల్లానికి ఓ పావలా పెట్టి మల్లెపూలు కొన్నంత జీగా తీసుకుంటారేం. తనకున్న ఆస్తిపాస్తులన్నీ వాళ్లందరికీ తగలేసి మందుకీ మాకుకీ దేవుడోవ మనల్ని ప్రాధేయపడడం ఇదెక్కడి విడ్డూరమండీ. యినా కండలు తిరిగున్నప్పుడు, నాలుగు డబ్బులు తిలో గలగల లాడినప్పుడు మనం గుర్తుకు రాలేదు. న అవసరం అతనికి కలుగలేదు. తీరా జేబులకి చి ్లలు పడ్డాక, నరాల పటుత్వం తగ్గాక, ఇక్కడికి వచే స్తాను మొర్రో అంటే ఎలా కుదురుతుంది? మానవ ంబంధాలు డబ్బుతో ముడిపడ్డ రోజులివి. డబ్బు పెట్ట చాకిరీ చేయడం నా తరం కాదు."

ప్రతి పైసా గురించి ఆలోచిం నిర్ణయాలు తీసుకోవడంలో తనకు తానే సాటి. రూపా యి చుట్టూ తిరిగే ఈ ప్రపంచంలో సగటు మనిషిలాగా బ్రతకాలంటే ఆ రూపాయి గురించి తప్పక ఆలోచి చాలంటుంది తను.

"సర్లేవోయ్. ఉత్తరమే కద వ్రాసారు. మనం రిప్లయ్ ఇవ్వకపోతే సరి" కాస్త తెం విగా.

"మీ తెలివి తెల్లారినట్లుంది. వద్దు, ఇక్కడ చాకిరీ చేసే వాళ్ళు ఎవరూలేరని, మాకూ ఖర్చులు పెరుగుతున్నాయని ఖరాఖండీగా చెప్తూ ఓ ర్డు మీద నాలుగుగీతలు గీకి పంపేయండి. అంత్య ష్టూరం కంటే ఆది నిష్టూరం మేలు. అంతేగానీ రక్తసం ంధం అని సినిమా సెంటిమెంటుకు పోతే మన బ్రతు లు బజారున పడతాయి" అంది అతని మనస్థత్వాని తన ఆక్రోశంతో ఓ దులుపు దులిపేస్తూ.

మాట కాస్త కరుకైనా నిర్ణయ మాత్రం నూటికి నూరుపాళ్ళు కరెక్టని అనిపించింది ాకు. శ్రీమతి అన్న దాంట్లో నిజం కాశ్మీరు ఉగ్రవాదం వెనుక పాక్ హస్తం వున్నంత ఖచ్చితం.

మేం ముగ్గురం అన్నదమ్ముల , ఇద్దరం అక్కచెల్లెళ్ళు. మా అక్కయ్య కూతుర్ని పెళ్లి సుకోలేదన్న చిన్న సెం కారణంగా మా రక్తసంబంధం విచ్చిన్నం కాబడి కు ఖుంబం నుండి నేను వెలివేయబడ్డాను. నాటినుండి రా కపోలుగానీ, ఉత్తర ప్రత్యుత్తరాలుగానీ లేవు.

దరిదాపు ఇరవై ఏళ్ళ తర్వాత మొట్టమొదటిసారిగా వ న ఉత్తరం ఇదే. అందునా నాన్నగారి స్వహస్తంతో రా సుబడ్డది అందుకే. అది అంగారక గ్రహం నుండి వ న అద్భుతమైన ఫోటోలా అన్పించి జేబులో కుక్కి ది చర్యలు ద్వితీయాంకానికి ఉపక్రమించాను.

ముందు పిల్లలు, తర్వాత నేను, వెంట శ్రీమతి... కా జీలకి, ఆఫీసులకి బయలుదేరాం.

తండ్రి ఆరోగ్య పరిస్థితి, దానికితోడు వృద్ధాప్యం గు చ్చినప్పుడల్లా మనసులో చెప్పుకోలేని అశక్తత. ఏం చే డానికి పాలుపోవడంలేదు. ఆఫీసులోనూ అదే ధ్యా .

ఇంటికి చేరాను. తలంతా ఒకటే పోటుగా వుంది. ఒళ్లంతా నొప్పులు. వచ్చీ రాగానే మంచం ఎక్కేసాను.

రాత్రి పదైంది. జ్వరం వచ్చినట్లు అన్పిస్తే నేను, శ్రీమ తి ప్రక్కింట్లో వున్న సాయికుమార్ దగ్గరికి వెళ్లాము. అత హోమియో వైద్యంలో సిద్ధహస్తుడు. నా అన్నవాళ్ల సంబంధాలు తెగిపోయాక మంచికి, చెడుకి, కష్టా కి, సుఖానికి మాకు బాసటగా నిలుస్తున్న ఏకైక వ్యక్తి. ఆత్మీయుడూను.

ప్రక్కనే వున్న గదిలో పడుకున్న అపరిచిత వ్యక్తి గురి వి అడిగాను.

నీకోసారి చెప్పానుగా మాధవరావుగారని. అతనే. అమ గారు చనిపోయారు. పిల్లలు ఎటుపోయారో ఎవరికీ తెలియదు. దిక్కుమొక్కులేని ఇతని పరిస్థితి గురి వి తెలుసుకుని నేనే తీసుకు వచ్చాను."

న్నతండ్రినే దగ్గర ఉంచుకోవడానికి సంశయిస్తున్న ఈ నీవరల్డ్‌లో సాయి తీసుకున్న నిర్ణయం నాకు ఆశ్చ ం కలిగించింది. సాయి సద్గుణ సంపన్నుడని అత చూసిన తొలినాడే అనుకున్నా. లేకపోతే మాధవరావు తెచ్చి పెట్టుకోవడమంటే...

మాధవరావుకి పిల్లలు కలుగకపోవడంతో అనాధ అయి సాయిని పెంచుకున్నాడు. తీరా పిల్లలు కలిగాక సాయి ఇంటి నుండి వెళ్లగొట్టాడు. కానీ ఆయన భార్య రమణ మ్మ నచ్చచెప్పడంతో ఇంట్లో పని పిల్లాడుగా ఉండ ానికి అంగీకరించాడు. సాయికి చదువుమీద వున్న ్యాస చూసి ఆవిడ వీడికి చదువుకునే భాగ్యం కల్పించింది. అన్నింటా ఫస్టు లోనూ, లక్ష్యాన్ని ఛేదించాలన్న ప కలిగి వుండడంలోనూ సాయి ఉద్యోగం సంపాదించుకోగలిగాడు. ఇక్కడే డ్డాడు కూడా. తల్లి మమకారం, తండ్రి నిర్లక్ష్య వైఖ ఆ పిల్లలు చెడు సహవాసాలకు బానిసలై ఆస్తిపా అమ్ముకుని చివరకు దేశదిమ్మరులయ్యారు. సాయి లోకి వస్తుండడం, తన పిల్లలు చెడిపోవడం చూసి సీతో సాయిని మొదటి నుండి అనేక కష్టాలకు చేసారు.

"ఈ రొంపినంతా కొంపమీదకు తెచ్చుకోవ నీకెలా అన్పించింది?" నిర్మొహమాటంగా అడిగే శ్రీమతి.

"బాధలో వున్నవాళ్లని, అందులోనూ మన అ ళ్లని సాధ్యమైనంతవరకూ ఆదుకోవడం మ ధర్మం."

"ఏడ్చినట్టుంది . నిన్ను అష్టకష్టాలు పెట్టిన వ్యక్తినా?"

"అవును. ఆ వ్యక్తినే. అపకారికి ఉపకా చేయడం, శత్రువుని ప్రేమించగలగడం, ప్రతి అలవర్చుకోవాల్సిన ముఖ్య లక్షణం. నేను వీధిన కుండా పెంచి పెద్దచేసినందుకు ఆ రుణం తీర్చుకో సిన బాధ్యత నాపై వుంది. అందుకే ఆ రుణాన్ని విధంగా తీర్చుకుంటున్నందుకు నేను చాలా సంతో న్నాను."

సాయిలో మంచి మనసున్న మనిషి కన్పించా నాకు.

"అవును. ఏంటి ప్రాబ్లం? ఈ టైంలో వచ్చారు?" అడిగాడు సాయి.

"జ్వరం వచ్చినట్లుంటేను" అనగానే చేయి చూ "ఎప్పట్నుంచి?"

"మధ్యాహ్నం నాన్నగారి ఉత్తరం చదివిన ద నుండి."

"ఏంటీ? నాన్నగారు ఉత్తరం రాసారా? కులా యేనా? ఏం వ్రాసారు?" ఆత్రుత, ఆనందంతో అత ముఖం పువ్వులా వికసించినట్లయింది.

"ఆ...ముసలోళ్ళు ఏం వ్రాస్తారు?" అందుకుం శ్రీమతి.

"ఆస్తిపాస్తులు హారతి కర్పూరంలా హరించుకు పోయే వరకూ ఉంచుకుని ఇక చాకిరీ చేయలేం అ తెగేసి చెప్పి వుంటారు. అందుకే రమ్మంటే వచ్చేస్తాన వ్రాసారు."

"అందుకే అని ఎందుకనుకోవాలి? ముసలితనంలో మన దగ్గరే ఉండాలని అనుకోవచ్చుగా" నా గళం కా వీడినట్లయింది.

"ఓయబ్బో. ఇదో వారణాశి, మీరు శివుడు, నేను పార్వతి. ఇక్కడే కన్ను మూస్తే డైరెక్టుగా కైలాసానికి వెళ్లిపోతారు. చాల్లెండి మాట్లాడితే అర్థముండాలి" అంటూ నా నోటికి తాళం వేసింది.

''ఆగండి. ఇప్పుడర్థమయింది బావకి ఒంట్లో ఎందుకు అలా వుందో? కన్నతండ్రికదా. తండ్రి పరిస్థితివల్ల కలిగే మానసిక క్షోభ, అదనపు ఖర్చులు భరించలేని సగటు మనిషి జీవితంలో మానసిక సంఘర్షణ లేదా డిప్రెషన్‌కు గురయ్యారు. అంతేకానీ ఇంకేం కాదు. ఈ జెల్లీమియం పిల్స్ వేసుకుని బాగా రెస్టు తీసుకో. రేపే వెళ్లి నాన్నగార్ని తీసుకువచ్చేయ్. నిన్ను చూడాలని ఆ తండ్రి మనసు ఎంత పరితపిస్తూ వుంటుందో?''

''బాగుంది నాయనా. వెనుక టికి ఎవడో 'మహారాజా అని మొం పెట్టుకుంటే మరి రెండు వడ్డించ మంటారా? ఆయన్ను తీసుకువస్తే ఆ డిప్రెషన్ ఏదో నాకు వస్తుంది. ఇక్కడికి తీసుకువస్తే అతన్ని చూసే దెవరు? ఏ రోజు ఏ వస్తువు గేస్‌తో పాటు భగ్గుమంటుందో తెలీని ఈ రోజుల్లో మరో వ్యక్తిని అందులోనూ పేషెంట్‌ని పోషించడం ఎంత కష్టమో తెలుసా? అదీగాక తన నుండి మీకు చిల్లిగవ్వ కూడ సంక్రమించలేదే?''

''నిజమేగానీ ఏ వ్యక్తయిన వార్ధక్యంలో తన వాళ్ళ దగ్గ ఉండాలని, ఆత్మీయత, అనుర గాల్ని పొందాలని కోరుకుంటాడు అవి వార్ధక్యాన్ని దాన్నుండి సం మించే వ్యాధుల్ని తరిమేయగ ఉత్సాహాన్ని, శక్తిని, ప్రసాదించే దివ్య ఔషధాలు. ఇక తల్లిద డ్రులు తనకు ఏదైనా ఇచ్చారా? లేదా? అని ఆలోచించకుండా తనని కని లోకజ్ఞానం అబ్బేనంతవరకు పెంచినందుకు వాళ్ళ రుణం తీర్చుకోవా . వృద్ధాప్యంలో వున్న వాళ్లని దరికి చేర్చుకుని సేవ చే యాలి. అది మానవ ధర్మం. మన నైతిక బాధ్యత. అం కాదు, ఆ ధర్మాన్ని, ఆ బాధ్యతని, మన పిల్లలు గ్రహించేటట్టు మనం ఆచరిస్తే రేపు వాళ్లు మనల్ని ఆదరిస్తా రు. కాబట్టి రేపే వెళ్లి నాన్నగారిని తీసుకురా'' అంటూ ముగించాడు.

సాయిలో ఈసారి మహాత్ముడి చూడగలిగాను. నా మనసులో ఏ మూలో నిస్ప్రాణంగ నిస్తేజంగా పడివున్న బాధ్యతకి జీవంపోసి తట్టి లేపినట్ల నిపించింది.

రోజులు గడుస్తున్నాయి. ఈ విషయంలో శ్రీమతి నోరు మెదపడానికి ఇష్టపడలేదు. ఫైనల్ డెసిషన్ మీదే అంది.



నాన్నగారిని తీసుకురావాలని నిర్ణయించుకున్నాను. టాక్సీ కి ఫోనుచేసా. ఇరవై ఏళ్ల తరువాత మొదటిసారిగా నాన్నగారిని కలవబోతున్నందుకు కలసి మాట్లాడబోతున్నందుకు చాలా హాపీగా వుంది. ఆ మధురక్షణాలు ఎప్పుడు వస్తాయా అని అనిపిస్తోంది. ఏదో చెప్పుకోలేని ఆత్రుత, ఆనందం, కలగలసి నాలో ఏదో టెన్షన్.

టాక్సీ ఇంటిముందు ఆగింది.

''ఓయ్ టాక్సీ వచ్చేసింది. ఎదురురా'' అంటూండగానే టాక్సీలోంచి లాయర్ దక్షిణామూర్తి దిగి ఎదురు వచ్చారు. వస్తూనే నాన్నగారు వ్రాసిన వీలునామా చేతికందిస్తూ ''మీ గ్రామంలో మూడు ఎకరాల పల్లం, ఈ ఊరి బ్యాంకులో అయిదు లక్షల ఫిక్స్‌డ్ డిపాజిట్ మీ పేరున ఉన్నాయ''ని బ్రీఫ్‌గా చెప్పేసారు.

తట్టుకోలేని ఆనందంతో శ్రీమతి పేపర్స్ అందుకుంటూనే ''వెళ్లి మామయ్యగారిని త్వరగా తీసుకురండి. ఆయనకి ఏ లోటూ రాకుండా చూసుకుంటాను. ఆయన ఒంట్లో కుదుటపడే వరకూ నేనే రెండ్నెల్లు మెడికల్ లీవ్‌మీద ఇంట్లో వుండి ఉపచారాలు చేసుకుంటాన''ని భరోసా ఇచ్చింది.

''ఇక అంత రిస్కు తీసుకోనవసరంలేదమ్మ. ఆయనపోయి పదిరోజులు దాటింది'' అంటూ వెనుదిరిగారు దక్షిణామూర్తి.

కనీ పెంచి చివరి క్షణాల్లో కూడా లక్షలు గుమ్మరించిన ఆ మహనీయునికి అశ్రుతర్పణం తప్ప ఏ విధంగానూ రుణం తీర్చుకోలేని నిర్భాగ్యుడినై కనీసం చివరి చూపుకైనా వెళ్ళలేని నా దౌర్భాగ్య స్థితికి రోదిస్తూ సోఫాలో కూలబడ్డాను.

**విశ్వసాయి**

★